# వయసుకు కాపలా!

ఓ మహానుభావా! నేను మహేంద్రుడి దూతను ఆయన యజ్ఞం చేయ సంకల్పించాడు. మిమ్మల్ని గౌరవ పురస్కారంగా తోడ్కొని రమ్మని నను పంపినాడు అని దూత బృహస్పతి వద్దకు వచ్చి చెప్పగానే బృహస్పతికి మొగ మింత్రై అలాగా! సురేంద్రుడు జన్నము సేయాలని నన్ను రమ్మన్నాడా! అలాగే కానీలే వస్తానని పాకలోనికి వెళ్లారు

అక్కడ—

అలిగిన సత్యభామలా, కలగిన రతీదేవిలా వుంది తార. ఆమె భర్త సురలోకం వెళ్లడం మనస్సులో సంతోషం కలించినా పైపైకి మాత్రం ఎంతో బాధ ప్రకటిస్తోంది. భర్తను చూడగానే మూతి సున్నాలా చేసింది. ముఖం ముడిచిలది.

అయినా - బృహస్పతి అదేం గమనించనట్టు ఓ గజేంద్ర గామినీ! ఇంద్రుడు యాగం చేయాలి అలిని విడిచిరావయ్యా అనికబురు పంపాడు నువ్వు నావియోగం ఎలా సహిస్తావో! మూడు లోకాల యేలిక రారమ్మని కబురు చేస్తే ఎలా తిరస్కరించడం! పైగా రమ్మన్నది యాగం చేయించడానికి! క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రమ్మని పంపించు! నువ్వు మనస్సులో బాధ తొలిగించుకో - ఇల్లూ వాకిలీ భద్రంగా చూసుకో! ఓ మదమత్తేభేంద్ర కుంభ స్తనీ! నేమ వూరు విడిచి వెళ్ళినపుడు నువ్వు చరించాల్సిన, ఆచరించాల్సిన విధానాలు కొన్ని ఉన్నాయి! చెబుతా విను!

నువ్వు నున్నగా తలకట్టు దువ్వి జడలు వేసుకోరాదు. అలా వొంటి జడ వేసుకోవాలి! రకరకలాయిన సరసాన్నాలు తినకూడదుసుమా! ఉప్పు కారం తింటే ముప్పు కదా! గంధం పూసుకోరాదు ముఖాన తిలకం తీర్చిదిద్దు కోరాదు రకరకాల ఆభరణాలు ధరించకూడదు. అన్నట్టు తల నిండ పూదండ

తురుముకోకూడదు ... అవన్నీ నీకే విధించడం లేదు భర్త వూళ్లో లేనపుడు ఏ సాధ్వి అయినా ఇలాగే ఉండాలి.

నువ్వు నన్నే తలచుకోవాలి ! చెప్పకున్నా చెప్పినా నీ మనస్సులో నేనే వుంటాలే !

అదిగో ఏంటా కోపం !

అన్నట్టు ఇంకో మాట ! మా ప్రియ శిష్యుడు చంద్రుడున్నడే ! వాడు అన్నిటా బుద్ధిమంతుడు ! నీ మనస్సు తెలుసుకుని తగినట్లుయింట్లో మెలుగుతాడు. నువ్వు ఏ అరమరిక రేకుండా కావాలసిన పనులు చెప్పి చేయించుకో !

వాడు వయస్సులో బాలుడే ! అయితేనేం పరిపక్వమైన తెలివిలో చాలా పెద్దవాడు ! గృహకృత్యాల్లో నన్ను మరిపిస్తాడు ! అయితే ఎండ కన్నె రుగని సుకుమారుడు సుమాచంద్రుడు !

వాడు ఇంటిని కని పెట్టుకుని వుంటాడు అడగలేని ఆ అర్భకుడికి వేళ చూసి వడ్డించు! అతన్ని ఎంతయినా ప్రేమగా చూడాలి సుమా అన్నాడు.

తార కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

నిజంగా ! నిజంగా పయనమా ! నవ్వులాటకు అంటున్నారా నాధా! నామీద కోపమా ! నన్ను వొంటరిగా విడిచి పెడతారా ! తారానాధులు తమరికి ఏ రీతిగా మనసొప్పింది, మిమ్మ్మ విడిచి ఎలా వుండటం ?

ఎందుకండి వెళ్ళడం అందామా యజ్ఞ భంగం చేసిన దోషం! కన్నీరు నింపితే అమంగళం ! వెళ్ళిరండి అనడానికి నోరు రావడం లేదు. నన్నూ మీతో తీసుకుని వెళ్ళండి అంటే అదెంత భారమో !

అయినా ! మిమ్మల్ని అనేం లెండి !

కొన్నాళ్ళు తీర్థాల వెంబడి తిరిగారు. కొన్నాళ్ళు యజ్ఞ దీక్ష అన్నారు. కొన్నాళ్ళు వొక్క పొద్దులు ! మరి కొన్నాళ్ళు తపస్సు, కొన్నాళ్ళు పాత ప్రవచనాల జోరు - అది తగ్గితే నేడమవాస - నేడు పున్నమి - కొన్నాళ్ళు ఇవి ఋతు దినాలు అని మరి కొన్ని రోజులు - కొన్నాళ్ళు అలసట -

ఇలా నా యెల ప్రాయమంతా పోయింది ! ఏ నాడూ ఒక్క మధుర మైన కౌగిలి కానీ ఒక్క తియ్యని మాట, ముద్దు కానీ ఎరగను. చివరకు యిప్పుడు ప్రయాణ వియోగం.

అయినా యజ్ఞం యజ్ఞమంటారు కదా! జఘనమనే వేదిక వుంది. జగి సిబ్బెపు గుబ్బల కలశాలున్నాయి. అధర సుధారస సోమరస ముంది ! తాగియ్యొచ్చు ! గళరవ మంత్రాలతో చెలరేగే ఆ మన్మథ క్రతువు కంటే వేరే పున్నెముందా. జన్నముందా ప్రభూ !

దేవా నాకు మాటలు రావు ! మీరు నిర్దయగా నన్నొంటరిని చేసి వెళతానంటే నేను తాళలేను - ఎలాగైనా పయనమై మీతో వస్తా -

అని బుడి బుడి ఏడ్పులు ఏడ్చింది -

లోపలేమో పోరా పో ముసలోడా - నువ్వు చెప్పినట్టే నీ కంటే బాగా గృహ కృత్యాలు నెరవేర్చే నా అందాల చందమామ వున్నాడు. మామక కోరికలు తీరుస్తాడు లే అని ఉబలాటం - పైనేమో దెప్పులు - ఏడ్పులు.

అది చూసి కన్నీరు తుడిచి - భలే ! అలా మాటాడితే ఎలా ? ఇక్కడివన్నీ ఎవరు చూస్తారు ! అయినా స్వర్గం అంటే - నట విట వార వధూటీ సమేతం. అక్కడికి అయి నింటి ఆడ పడుచులు ఎవరూ రారు !

వద్దు నా మాటకు అడ్డు చెప్పవద్దు....

'అలాగే లెండి, పోయిరండి! మీ మాటలకు ఎదురు చెప్పగల దాననా! ఇక్కడి దిగులు పెట్టుకోకుండా అక్కడ యాగం అవుతూనే నిమిషం కూడా ఆగక రండి !

మీ అత్రి కుమారుని ఆత్మకు మారునిలా చూసుకుంటాను. ప్రాణ ప్రదంగా గౌరవిస్తా ! మీకు ప్రియుడుడైతే నాకూ ప్రియుడు కాడా !

ఇక్కడి సంగతులు మరిచి వెళ్ళిరండి ! అంటూ మగడ్ని అటు రథ మెక్కించి ఇటు.... పెచ్చు రేగింది.... ఎలా ?

—o—